తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
www.janamsakshi.org
బుధవారం 07 జనవరి 2026
పేజీలు : 8
Follow :



## మిర్యాలగూడలో గుట్టలు మాయం

- పర్మిషన్స్ లేకుండా అక్రమ మట్టి రవాణ
- మట్టి టిప్పర్ల రాకపోకలకు ఎన్ ఎస్పీ కెనాల్ కెనాల్ ధ్వంసం చేసి ప్రత్యేక రోడ్డు ఏర్పాటు
- కీలక ప్రజాప్రతినిధి పేరు చెప్తూ దందా సాగిస్తున్న వైనం
- ఇప్పటికే 30 వేల టన్నులకు పైగా మట్టి తరలింపు

**మిర్యాలగూడ, జనవరి 6 (జనంసాక్షి)**
మిర్యాలగూడలో వైవిద్య భరితమైన, విలువైన వృక్షాలు కలిగిన గుట్టలు మట్టి మాఫియా చేతికి చిక్కి మాయమవుతున్నాయి. ఇసుక, కంకర వంటి సహజ వనరులను దోచేసే అక్రమార్కులంతా ఒక్కటై ఇప్పుడు మట్టి దందాను చేస్తున్నారు. కీలక ప్రజాప్రతినిధి పేరు చెబుతూ అవసరం ఉన్నచోట ఆఫీసర్లను మేనేజ్ చేస్తూ టిప్పర్లతో వందలాది ట్రిప్పుల మట్టిని బహిరంగ మార్కెట్ లో సేల్స్ చేస్తున్నారు. మైనింగ్ శాఖ, రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతంలో జరిగే మట్టి దందాపై తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండగా మా మట్టి మాఫియాకు అడ్డు ఉండదంటూ ఫీల్డ్ మీదికి వచ్చిన వారిని మేనేజ్ చేసి ప్రలోభాల ఎర వేశామని కీలక ప్రజా ప్రతినిధి అండ ఎలాగూ ఉందని అక్రమార్కులు ప్రచారం చేసుకోవడం ... పరిమితికి మించి వందలాది ట్రిప్పుల మట్టిని ప్రధాన రోడ్ల మీదుగా అనుకున్న చోటికి తరలిస్తున్న తీరు ఆరోపణలకు బలాన్నిస్తోంది.. ప్రభుత్వమేదైన ఈ మట్టి మాఫియాకు అరికట్టే వారే లేకపోవటం దురదృష్టకరం.. ఎన్నో సమస్యలపై ప్రశ్నిస్తోన్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పెడుతున్న మట్టి మాఫియా పై మౌనం ప్రదర్శించడం గమనార్హం.

**సుమారు 40 వేల టన్నుల మట్టి తరలింపు**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీ పురం గ్రామ శివారులలో సర్వే 795 నుంచి మట్టి అక్రమార్కులు పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. సుమారు 16 టిప్పర్లు రోజుకు రెండు నుంచి మూడు ట్రిప్పులను వేస్తూ మట్టి దందా చేస్తున్నారు. ఒక్కో టిప్పర్ లో సామర్థ్యం మేరకు అన్ని పర్మిషన్లతో 28 టన్నులు తరలించాల్సి ఉండగా అంతకుమించి రవాణా చేస్తున్నారు. రోజుకు 48 టిప్పర్ల మట్టి చొప్పున సుమారు నెలరోజులుగా గుట్టను గుల్ల చేసి 30 నుంచి 40, 320 వేల టన్నుల మట్టిని కాంట్రాక్టర్లకు, ఇతర వర్గాలకు




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేయాలి

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

2లో



## భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి..

వార్తా లోపలి పేజీలో



### మణుగూరులో చోరీకి పాల్పడ్డ వ్యక్తిని
## అరెస్టు చేసిన పోలీసులు

సిబ్బందిని అభినందించిన డిఎస్పి రవీందర్ రెడ్డి

**మణుగూరు, జనవరి 06 (జనంసాక్షి):**
మణుగూరు మండలం సుందరయ్య నగర్ లో ఇటీవల జరిగిన చోరీ కి కారుకుడైన దొంగను మణుగూరు పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సి ఐ నాగబాబు విలేఖర్లకు వివరాలను వెల్లడించారు.

మిగతా 2లో

## చైనీస్ మాంజాపై ఉక్కుపాదం..

- విక్రయించినా, నిల్వ ఉంచినా క్రిమినల్ కేసులు..
- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్..




**భద్రాచలం జనవరి 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు, వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. పక్షుల స్వేచ్ఛకు, అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ, అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదన్నారు. చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందని తెలిపారు. ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ, విక్రయం, నిల్వ, వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించడం జరిగిందని సూచించారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినామని తెలిపారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అన్ని గాలి పటాల విక్రయ కేంద్రాలు, చిన్న కిరాణా దుకాణాలు, అనుమానిత గోదాములపై సి సి ఎస్, స్థానిక పోలీసులతో సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని అన్నారు. కేవలం విక్రయదారులే కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి భద్రాచలానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను

మిగతా 2లో

# మిర్యాలగూడలో గుట్టలు మాయం

అమ్మేసిన పరిస్థితి నెలకొంది. ఒక్కో టిప్పర్ మట్టి మార్కెట్ లో రూ. 5 వేల నుంచి 7వేలకు అమ్మేస్తున్నారు. ఈ లెక్కన ఈ మట్టి మాఫియా ఇప్పటికే సుమారు రూ. 15 కోట్ల విలువైన 40 వేల టన్నుల మట్టిని బ్లాక్ మార్కెట్లో దర్జాగా అమ్మేసినట్లు తెలుస్తోంది.

**ఎన్ ఎస్పీ కెనాల్ ధ్వంసం అన్నదాతల ఆందోళన**

ప్రభుత్వం రైతులకు మేలు చేయాలన్న లక్ష్యంతో రైతు భరోసా ఇస్తూ సాగునీటిని అందించే కాల్వలను పునరుద్ధరిస్తూ ముందుకు సాగుతోంది. కాల్వల పూడికతీత నుంచి గుర్రపు డెక్కల తొలగింపు ఇతర చర్యలు చేపడుతోంది. అయితే మట్టి మాఫియా తమ అక్రమ సంపాదనే లక్ష్యం గా మట్టి టిప్పర్ల రాకపోకలకు మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వద్ద ఎన్ఎస్పీ కెనాల్ ను ధ్వంసం చేయటం గమనార్హం. ఎన్ఎస్పి కాల్వతోపాటు తమ పొలం బాటలపై అడ్డగోలుగా టిప్పర్లు నడుపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏకంగా అన్నదాతలే ఆందోళనకు దిగగా.... పోలీసులు రంగ ప్రవేశం చేసి డీల్ కుదుర్చుకొని రైతన్నల ఆవేదనను గాలికి వదిలేసిన సంఘటనపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మట్టి మాఫియా పై చర్యలు తీసుకోకపోతే మండల, డివిజన్, జిల్లాస్థాయిలలో సంబంధిత శాఖల కార్యాలయాల వద్ద నిరాహార దీక్షకు సిద్ధమయ్యామని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

**అక్రమ మట్టి తరలింపు సంబంధం లేదు**

**తహసిల్దార్ శ్రీనివాస శర్మ**

మిర్యాలగూడ మండలం అవంతిపురం లో జరుగుతున్న మట్టి తరలింపు పై ఎమ్మార్వో వివరణ ఇస్తూ మట్టి రవాణా అంశం తమ పరిధిలోకి రాదని మైనింగ్ ఏడిని సంప్రదించాలని చెప్పటం గమనార్హం. రైతుల, ప్రభుత్వ భూములు, గుట్టలు, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన వాటితో పాటు ఇతర ల్యాండ్ ల రక్షణకు ఏర్పాటైన రెవెన్యూ శాఖలో పని చేస్తూ అడ్డగోలుగా సాగుతున్న మట్టి రవాణా వ్యవహారం తమ పరిధి కాదని చెప్పటం గమనార్హం.

**మట్టి తరలింపుకు పర్మిషన్ లేదు**

**మైనింగ్ ఏడి బాలు**

అవంతీపురం నుంచి మట్టిని తరలిస్తానికి ఎటువంటి పర్మిషన్లు ఇవ్వలేదు. టన్ను మట్టి తరలించేందుకు రూ. 26 రాయల్టీ ఫీజు, రూ. 21 పర్మిట్ పన్ను, రూ. 07 డిస్ట్రిక్ మినీరియల్ ఫండ్( డి ఎంఎఫ్ టి ), రూ 02 స్టేట్ మినీరియల్ ఫండ్( ఎస్ ఎం ఎఫ్ టి), ఐటి కలిపి మొత్తం రూ.56 ను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని మైనింగ్ ఏడీ తెలిపారు. అయితే ఈ లెక్కన గడిచిన నెల రోజులుగా ఎలాంటి పర్మిషన్స్ ల "కుండా సుమారు 40 వేల మెట్రిక్ టన్నుల మట్టి అక్రమార్కులు బహిరంగ మార్కెట్ కు తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి సుమారుగా రూ. 22.57 లక్షల గండి పడినట్లు తెలుస్తుంది.



## మెగా క్రీడోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

### నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య

**రామన్నపేట, జనవరి 6 (జనంసాక్షి):** మెగా క్రీడోత్సవాలను యువత సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య కోరారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి పార్లమెంట్ మెగా క్రీడోత్సవం (ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం) సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ .. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్రామీణ క్రీడాకారులని ప్రోత్సహిస్తూ మండల, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, కోకో లాంటి ఆటలు పార్లమెంటు పరిధిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల యువకులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్ యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్ మండల ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్ కార్యదర్శులు బందెల సంజీవ, రేపాక లింగస్వామి బిజెపి నాయకులు రాపోలు రమేష్, సింగు శంకర్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, మేడి పరశురాం, ఐలాపురం అశోక్, గుర్జాల నవీన్ రెడ్డి, గుర్జాల నిరంజన్ రెడ్డి, దాకోజీ నాగరాజు, కంచి రమేష్, ఎర్రబోయిన వెంకన్న, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి..

**రామన్నపేట, జనవరి 6 (జనంసాక్షి):** రామన్నపేట మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ మండల కమిటీ సమావేశం రచ్చ యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడారు.. 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత కోరిన పార్టీ సిపిఐ అని, 2025 డిసెంబర్ 26 తో సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న దని తెలిపారు. బ్రిటిష్ వారిపై మన దేశానికి స్వాతంత్రం కావాలని రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారని కాన్పూరు ,పెషావర్ లలో కుట్ర కేసులు పెట్టి నాయకులను జైలులో నిర్బంధించారని, అయినప్పటికీ విద్యార్థి యువజన కార్మిక రైతు మహిళ తదితర ప్రజా సంఘాలు నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులకు జరుగుతున్నటువంటి దోపిడీని విముక్తి చేయడానికి అనేకమైన పోరాటాలు సిపిఐ నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణంతో ఎన్నో విజయాలు సాధించిన సిపిఐ పార్టీ భారత దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నదని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికై తెలంగాణలో హైదరాబాద్ సంస్థానాన్ని పాలిస్తున్నటువంటి నిరంకుశ నిజామును గద్దె దించడానికి తెలంగాణ సాయుధ పోరాటం చేసి నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలను, 3000 గ్రామాల విముక్తిని, పది లక్షల ఎకరాలను భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు స్ఫూర్తి అయిందని, అస్ఫూర్తితోనే తెలంగాణను సాధించడం జరిగిందని, సిపిఐ పోరాటాల ఫలితమే భూ సంస్కరణలు, గరీబీ హటావో,బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంస్కరణలు చేయాల్సి వచ్చిందని, తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థను పర్యవేక్షించేందుకు సింగరేణి కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని, సహజ వనరులను కాపాడేందుకు బయ్యారంలోని లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపదను కాపాడిందని, యూపీ ఏ వన్ ప్రభుత్వంలో చారిత్రాత్మకమైనటువంటి సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం పై చట్టం, అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ పార్టీ కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామచంద్రం,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య , ఊట్కూరి భగవంత, వార్డు సభ్యురాలు భారతమ్మ , గంగాపురం వెంకటయ్య, గంగాపురం యాదయ్య, వీరమల్ల ముత్తయ్య, సంగిశెట్టి పాండు, ఊట్కూరు కృష్ణ, ఏనుతుల రమేష్, మీసంగాలయ్య, సిహెచ్మల్లయ్య, రచ్చదయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్ పోశం రుక్మారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించిన బుసిరెడ్డి పాండన్న

**పెద్దవూర జనవరి 6 జనంసాక్షి**

నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం, పెద్దగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన నూతన సర్పంచ్ పోశం రుక్మారెడ్డి ని మరియు 9వ వార్డు మెంబర్ జానపాటి వెంకన్న, 10వ వార్డు మెంబర్ పిట్టల కోటేష్ లని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి తన వంతు సహాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,వార్డు మెంబర్ పోలోజు రమేష్ చారి, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,పిడిగం రామకృష్ణ,ముత్యాల అంజిరెడ్డి,పెద్దగూడెం శివాలయ కమిటీ దేవస్థానం చైర్మన్ గుర్రం శంకర్ నాగలక్ష్మి,చెన్ను యశ్వంత్ రెడ్డి,షేక్ ముస్తాఫ,బిఫిఆర్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, నితిన్,పాశం శ్రీనివాస రెడ్డి, ఆదిరెడ్డి,బుసిరెడ్డి మట్టారెడ్డి,మునగాల సైదయ్య మరియు పెద్దగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్డీ సాధించిన తొలి పరిశోధకుడిగా చింతలపాలెం మండల వాసి

**చింతలపాలెం(జనంసాక్షి)**



అనురాగ్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ నుంచి పీహెచ్డీ పట్టాను వేము లూరి పద్మభూషణాచారి విజయవంతం గా పూర్తి చేశారు."స్టేబిలిటీ ఇండికేటింగ్ మెథడ్ డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఫర్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై లిక్విడ్ క్రోమటోగ్రఫీ"అనే అంశంపై నాలుగు సంవత్సరాల పాటు పరిశోధన చేసి,2025 డిసెంబర్ 30న డాక్టరేట్ను పూర్తి చేశారు. చింతలపాలెం మండలం నుంచి ఫార్మసీ విభాగంలో పీహెచ్డీ సాధించిన తొలి పరిశోధకుడిగా ఆయన గుర్తింపు పొందారు.ప్రస్తుతం ఆయన అనురాగ్ ఫార్మసీ కాలేజ్,కోదాడలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ పరిశోధనను డాక్టర్ డి.షిరీషా మేడం మార్గదర్శ కత్వంలో పూర్తి చేయగా ,వారి విలువైన సహకారం, ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వేములూరి పద్మభూషణాచారి తండ్రి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (ఆఅఅః) డైరెక్టర్, పిఏసిఎస్ చింతలపాలెం చైర్మన్ వేములూరి రంగాచారి స్వస్థలం గుడిమల్కాపురం గ్రామం,చింతలపాలెం మండలం,తల్లి దండ్రుల కలలను నెరవేర్చిన సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదం డ్రుల ఆశీర్వాదాలే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.

## చేనేత సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

### బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి వినతి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం, జిల్లా బీజేపీ అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ ఆధ్వర్యంలో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, చేనేత భరోసా పథకాలను వెంటనే అమలు చేయాలని, చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే చేనేత సహకార సంఘాల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని, చేనేత కార్మికులకు ప్రకటించిన లక్ష రూపాయల రుణమాఫీ మొత్తాన్ని వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపడతామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాశం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు దబ్బీకార్ సాహెబ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్కా కృష్ణ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, ఎస్. రంగారెడ్డి, కర్నాటి ధనంజయ తదితరులు పాల్గొన్నారు.





## రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో సౌండ్ బాక్స్ సిస్టం అందజేత

**భువనగిరి రూరల్, జనవరి 06(జనంసాక్షి)**
రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో బస్వాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో సౌండ్ బాక్స్ సిస్టమ్ ప్రధానోపాధ్యాయులు పట్టాభి మరుధ్వతి కి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు పక్కిరు కొండల్ రెడ్డి , ఎండీ అనీఫ్ మేమ్మాన్ , విద్య కమిటీ చైర్మన్ స్రవంతి , ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు, విద్యార్ధి విద్యార్ధినులు తదితరులు పాల్గొనారు.

## సమగ్రమైన ఓటర్ల జాబితా రూపొందిస్తాం : కమిషనర్ రామచంద్రరావు

**కల్లూరు జనవరి 06(జనం సాక్షి)**
కల్లూరు నూతనమున్సిపాలిటీ ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష నాయకుల అభిప్రాయాలను ప్రజల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని సమగ్రమైన ఓటర్ల తుది జాబితా రూపొందిస్తామని మున్సిపల్ కమిషనర్ మేడూరి రామ చంద్రరావు తెలిపారు. కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులతో కలిసి ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో కల్లూరు మున్సిపాలిటీ 20 వార్డులకు సంబంధించి ముసాయిదా ఓటర్లజాబితా ఇటీవల ప్రకటించడం జరిగిందని తెలిపారు. జాబితా లో చేర్పులు మార్పులు , తుది జాబితా తయారీ,ఎన్నికలు నిర్వహణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు తదితర అంశాలపై అన్ని రాజకీయ పార్టీల సూచనలు సలహాలను పరిగణలోకి తీసుకుని తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఇదే తరుణంలో అఖిలపక్ష నాయకులు పలువురు మాట్లాడుతూ ఓటర్ల జాబితా కొన్ని వార్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని సరిచేయాలని సూచించారు. అదేవిధంగా ఒకే కుటుంబానికి చెందిన ఇంట్లోని ఓటర్లు వేరు వేరు వార్డుల్లో నమోదు కావడం గందరగోళంగా ఉందన్నారు దాన్ని సరిచేసి ఒకే కుటుంబంలోని ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండే విధంగా జాబితా రూపొందించాలని అధికారులదృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి. శ్రీ సంతాన



వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ దారారంగా కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు.మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్, తెలుగుదేశం,టిఆర్ఎస్, బి జె పి సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కుచెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్ల నిధులు విడుదల చేయాలి

## ○నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి
## ○బస్వాపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు
## ○సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య

**భువనగిరి, జనవరి 06(జనంసాక్షి)**
నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు ప్రారంభించి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం పాలకులు అలసత్వానికి నిదర్శనం అని ప్రాజెక్టును పూర్తి చేయడంలో గతంలో ఉన్న ఇప్పుడు ఉన్న పాలకులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించినారు. ఇప్పటికైనా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు వెంటనే రూ. 500 కోట్లు నిధులు విడుదల చేసి, నిర్వాసితులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు కోరినారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పరిశీలన మరియు రిజర్వాయర్లో భూములు గ్రామాలు కోల్పోతున్న బస్వాపురం రైతులతో, లప్పనాయక్ తండా, తిమ్మాపురం, చౌక్లనాయక్ తండా నిర్వాసితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ మొదటి నుంచి సిపిఎం పార్టీ రాష్ట్రంలో చిన్న చిన్న ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో పూర్తి చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు పలుమార్లు చెప్పిన పట్టించుకోక అనేక ప్రాజెక్టులను అసంపూర్తిగాని వదిలేసి గద్దె దిగిందని, ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చిన్న ప్రాజెక్టుల విషయంలో అదే దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు. కేవలం 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టు పూర్తయి వేలాది ఎకరాల సాగులోకి వస్తుందని దానితో రైతులకు వ్యవసాయ కూలీలకు వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టును మరొక ప్రభుత్వం పూర్తి చేయడంలో విముఖత వ్యక్తం చేస్తున్నాయి విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు 2009 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 90% ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యిందని అధికారులు చెబుతున్న ఎందుకు నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, మరియు రైతులకు సాగునీరు అందించడం లేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూసి నది కాలుష్యం నుండి ఈ ప్రాంతం కొంతవరకన్న ఉపశమనం లభిస్తుంది తెలిపారు. నిర్వాసిత గ్రామమైన చౌక్లానాయక్ తండకు సంబంధించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు. సుమారు పదహారు సంవత్సరాల నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన ఇంతవరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామంలో భూ నిర్వాసితులు భూములు అమ్ముకోలేక, అప్పులు కట్టలేక తమ పిల్లల పెళ్ళిలు చేయలేక ఇబ్బందులు పడుతున్నారని మా క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది అని అన్నారు. ప్రభుత్వ భూమి మార్కెట్ రేటు వేరు రిజిస్ట్రేషన్ రేటు వేరు అని, ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం రైతులు చాలా కోల్పోతున్నారని అయినప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో సంవత్సరాలు తరబడి ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. 2013 భూ సేకరణ చట్టప్రకారం భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు ఇండ్లు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లలో కూడా అవకాశం కల్పించి బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గతంలో భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము నిర్వాసితులకు రావలసిన డబ్బులకు అందించాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులతో పాటు భూమి మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు, వృత్తిదారులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పైన ప్రభుత్వము వెంటనే స్పందించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులతో పెద్ద ఎత్తున పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మద్దేపురం రాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, బస్వాపురం శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మండల, పట్టణ కమిటీ సభ్యులు మధ్యపురం బాల నరసింహ, మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, లక్ష్మి నరసయ్య, కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్, దయ్యాల మల్లేశం, మాటూరి కవిత, నరాల చంద్రయ్య, యండి బాబు, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని సందర్శించిన జాగృతి కళాశాల ప్రిన్సిపాల్

**భువనగిరి రూరల్, జనవరి 06 (జనంసాక్షి)**
జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1,2,3 ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నాగిరెడ్డిపల్లి (ఏంబావి), ఎర్రంబెల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ శిబిరాలను కళాశాల ప్రిన్సిపల్ ఎస్. మల్లేశం సందర్శించడం జరిగింది. నాలుగు రోజులలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత మరియు వాతావరణ మార్పు వలన వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్క రాఘవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కాసాని శేఖర్, 6వ వార్డ్ సభ్యురాలు గుండు ఉమారాణి , 8వ వార్డు సభ్యులు గాదె శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేష్, ఇస్తారి, సుధా, కిషోర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మారెడ్డి, సిబ్బంది, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.









## భీమా రంగంపై విదేశీ గుత్తాధిపత్యమా

**కోదాడ, జనవరి6, (జనంసాక్షి):** దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఉన్న భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం అత్యంత విచారకరమని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం కోదాడలో మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల దేశీయ పొదుపు నిధులు విదేశీ కంపెనీల పరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, విదేశీ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేయడం వల్ల దేశ భద్రతకు, సామాన్యుల పాలసీల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. సామాన్య ప్రజల నమ్మకానికి చిహ్నమైన భీమా రంగాన్ని లాభాపేక్ష కలిగిన విదేశీ సంస్థలకు అప్పగించడం వల్ల పాలసీదారుల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పునరలోచన చేసి వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



## విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

### వైద్యాధికారిని పున్నా నాగిని

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
మండలం వైద్యాధికారిని డాక్టర్ పి.నాగిని ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ సి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్యం, వ్యాధుల నివారణ,విద్య, క్రమ శిక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు,మరియు జీవన నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దగ్గు జలుబు ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ...విద్యార్థులు శుభ్రత పాటించాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు.ఒత్తిడిని నియంత్రించుకోవడం పట్ల సూచనలు ఇచ్చి,భద్రతా చర్యలపై సమాచారం అందించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఆరోగ్యకరమైన మరియు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అనుసరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సాల్వది శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పి విద్య,హెల్త్ అసిస్టెంట్ జి.ఎం.నర్సయ్య,వార్డెన్ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

### జాస్ టాలెంటో ఫియెస్టా విద్యార్థుల ప్రతిభలకు వేదిక ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల విజయలక్ష్మి

**భువనగిరి జనవరి 6 (జనంసాక్షి)**




నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా 'జాస్ టాలెంటో ఫియెస్టా ఈనెల 8,9 తేదీలలో సుమంగళి ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (బచ్పన్, అకడమిక్ హైట్స్, హ్యాపీ మెడోస్ స్కూల్స్) చైర్పర్సన్ తీగల విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మేనేజ్మెంట్ రూపొందించిందని, పిల్లల ప్రతిభలు, ప్రయత్నాలు, విద్యా దృష్టిని సమాజానికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు జిల్లా విద్యాధికారి మరియు గ్రంథాల చైర్మన్, ప్రముఖులు, విద్యావేత్తలు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు సూర్యాపేటలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
నేడు జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్స్ లో సుధా బ్యాంక్ ఆధ్వర్యం లో త్యాగరాజ ఆరాధనోత్సవాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి, సన్మాన గ్రహీతగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ రానున్నారు.ప్రముఖ పాత్రికేయులు,రచయిత పులగం చిన్నారాయణ విశిష్ట అతిథిగా పాల్గొంటారు.సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగే ఈ ఆరాధనోత్సవాలు బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ నిర్వహిస్తారు.మంగళవారం సుధా బ్యాంకులో జరిగిన సన్నాహక సమావేశంలో ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మిన్నా రామకృష్ణ, అప్పం శ్రీనివాస్ ,పటేల్ నరసింహారెడ్డి, ఏపూరి శ్రవణ్ కుమార్, బోనగిరి భాస్కర్,బొలిశెట్టి మధు, తోట శ్యాంప్రసాద్, ఇరిగి కోటేశ్వరి తదితర ప్రముఖులు పాల్గొని ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు.ఈ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో ప్రముఖ కళాకారులచే నృత్య కార్యక్రమాలు శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

**మేళ్లచెరువు, (జనంసాక్షి)**



మండలంలోని మేళ్లచెరువు గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్లచెరువు, సూర్యాపేట జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరంను జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు, వెంకట్రాంపురం సర్పంచ్ బేతా రామిరెడ్డి, మై హోమ్ సంస్థ యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు లు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా యూనిట్ హెడ్ ఎన్. శ్రీనివాస రావు మాట్లాడుతూ రైతులకు ఉపయోగకరంగా పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాము. ఉచితంగా మందులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో జీ.ఎం(పిడఎ) డి.శ్రీరామ్, డిజిఎమ్ (మైన్స్) అప్పలరాజు, వైస్ సర్పంచ్ కరీం సాహిబ్, మాజీ సర్పంచ్ బి . వీర నాగిరెడ్డి, బి సైదిరెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ , ఉపసర్పంచ్



**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం ,దొండపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య యాదవ్,ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు,వాళ్లతో కాసేపు మాట్లాడా రు.అనంతరం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి,స్కూల్ ఉపాధ్యాయులు నూతనం గా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్ కి సన్మానం చేయడం జరిగింది,ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు ,చింతలపాలెం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తీక్ యాదవ్,దొంగల భూషయ్య గడ్డం సతీష్ ,పుల్లయ్య,స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### దుగ్యాల గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యుడు బుడిగ వెంకటేష్‌ను సన్మానించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**పి.ఏ.పల్లి,డిసెంబర్ 06 (జనంసాక్షి)**





పి.ఏ.పల్లి మండలం దుగ్యాల గ్రామ పంచాయితీ 6వ వార్డు సభ్యునిగా ఎన్నికైన ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో ముందు ఉండి ఉండాలని,రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని,సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి ప్రజలకు అభివృద్ధిని చేరవేస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నల్గొండ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, దేవరకొండ, పి.ఏ.పల్లి మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య,కావలి కృష్ణయ్య, దేవరకొండ మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య,పోతనబోయిన జ్యోతి,ఎస్ఎఫ్ఐ నకిరేకల్,నల్గొండ డివిజన్ కార్యదర్శులు మస్కూ రవీందర్,కిరణ్,హాలియా డివిజన్ అధ్యక్షుడు నెల్లికంటి జగదీష్,శివ తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే ఆదర్శ మహిళ

### మండల విద్యాధికారి గవ్వ జ్యోతి

### టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**రామన్నపేట, జనవరి 6 (జనంసాక్షి):**
సామాజిక మూఢనమ్మకాలను ఎదురించి మహిళా విద్యకొరకు, చైతన్యానికి ముందు నడిచిన ఆదర్శ మహిళ, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అన్నారు. మంగళవారం రామన్నపేట ఎమ్మార్సీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు,బలహీన వర్గాల విద్యాభివృద్ధికి గణనీయమైన కృషి చేసి, సమాజ అభివృద్ధికి పాటుపడిన ధీర వనిత అని సంఘం జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్ కొనియాడారు. ఈ సందర్భంలో మండల విద్యాధికారి చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ నూతన విద్యా సంవత్సరం-2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, మండల అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు గాసీరాం, కోశాధికారి కర్నె త్రివేణి ప్రసాద్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్ మేడి మధుబాబు, సీనియర్ నాయకులు జగదీశ్వర చారి, జహంగీర్, కృష్ణయ్య , రాకేష్ ఎమ్మార్సీ సిబ్బంది శివకుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
విద్యార్థులు ఆసక్తిగల రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశు లు,ఎల్ఎంఎస్ హెచ్ఆర్ సమీర్ అన్నారు.మంగళవారం ఆ కళాశాల,ఎల్ఎంఎస్ కంపెనీ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు 220 హాజరు కాగా వారిలో 85 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేశామని తెలిపారు.విద్యార్థులు ఉద్యోగాలు చేసుకుంటూ పోటీ పరీక్షలకు సైతం సిద్ధం కావాలని, సమయాన్ని వినియోగించుకుంటూ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. నాలుగు రోజులపాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.అనంతరం ఎంపికైన విద్యార్థులకు అపాయింట్మెంట్ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ప్లేస్మెంట్ ఆఫీసర్ అశోక్ కుమార్ ,కంప్యూటర్ అధ్యాపకులు శరత్ బాబు , నళిని తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**రామన్నపేట, జనవరి 6 (జనంసాక్షి):**



యాదాద్రి భువనగిరి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్ ను రామన్నపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏటెల్లీ పరమేశ్, బత్తుల నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జనంసాక్షి

## మోడీ ప్రభుత్వం తీసుకొచ్చి జి రామ్ జి చట్టాలు , నాలుగు లేబర్ కోడ్లను ,
# విత్తన చట్టాన్ని, విద్యుత్తు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

**కేంద్రం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభను జయప్రదం చేయండి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**







**భువనగిరి, జనవరి 06 (జనంసాక్షి)**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కొడ్లను, జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్తు సవరణ చట్టం, విత్తన బిల్లును వెంటనే విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల19న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభలో కార్మికులు, ఘర్షకులు, వ్యవసాయ కూలీ, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలు పు నిచ్చారు. మంగళవారం మోత్కూరు పట్టణం లోని యూటిఎఫ్ కార్యాలయంలో లేబర్ కోడ్లను, జి రామ్ జి చట్టం, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన " రౌండ్ టేబుల్ సమావేశం" జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొ ని మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాల రాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెడు తుందని విమర్శించారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టము వచ్చిందని. ఈ చట్టం వల్ల గ్రామీణ పేదలు ఆర్థికంగా తమ కుటుంబ పోషణకు ఉపాధి దొరికిందని అన్నారు. ఈ చట్టం ద్వారా కరువుల్లో, కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఎంతో ఊరట కలిగిందని అన్నారు. ఇలాంటి చట్టాన్ని బిజెపి ప్రభుత్వము ఎత్తివేయాలని కుట్రబుద్ధితో జి రామ్ జి చట్టం తెచ్చిందని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి సంక్షేమాన్ని రద్దుచేసి బడ పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్లకు అను కూలంగా విత్తన బిల్లును, విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందని దీని ద్వారా రైతాంగము, పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వెలి బుచ్చారు. దేశంలో ఉన్న సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి మోడీ ప్రభుత్వ విదానంగా మారిందని విమర్శించారు. ఈ విధానాలను తిప్పి కొట్టడానికి జిల్లా కేంద్రంలో 19న నిర్వహిస్తున్న నిరసన సభా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్స్, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్నేని స్వామి రాయుడు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పానుగుల రమేష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు డి. సత్యనారాయణ, వి.ఆర్.పి జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజ య్య తోపాటు ప్రజాసంఘాల నాయకులు తరిమల నరసయ్య , ఉయ్యాల అంజయ్య, యం.డి గాలిబ్, గౌతమ్ తదితరులు పాల్గొని మాట్లాడినారు.

# టాయిలెట్లు స్టోర్‌రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన

**గరిడేపల్లి, జనవరి 6 (జనంసాక్షి):**
కల్మల్ చెరువు గ్రామపంచాయతీ ఆవరణలో నూతన టాయిలెట్లు, స్టోర్‌రూమ్ నిర్మాణ పనులకు సర్పంచ్ బచ్చలకూరి శ్రీను మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాతల సహకారంతో గ్రామ అభివృద్ధికి బాట వేయడమే లక్ష్యంగా నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. బాత్రూం టాయిలెట్ల నిర్మాణానికి 9వ వార్డు సభ్యుడు ఆరె వెంకట్ రెడ్డి తల్లి లక్ష్మమ్మ స్వంత ఖర్చులతో సహకారం అందించగా స్టోర్‌రూమ్ నిర్మాణానికి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగూరి సత్యనారాయణ రెడ్డి నారాయణమ్మ దంపతులు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా దాతలను శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మౌనిక,కందుల త్రివేణి నవీన్,అమరవరపు నాగయ్య,ఆరె వెంకట్ రెడ్డి,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగూరి సత్యనారాయణ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు, యువత, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## చెత్త బుట్టలు డ్రమ్ములు పంపిణీ

**గరిడేపల్లి, జనవరి 6 (జనంసాక్షి):**
జడ్.పి. హెచ్.ఎస్ గరిడేపల్లి పాఠశాలలో మండల విద్యాధికారి పానోగోతు చత్రునాయక్ సమక్షంలో పాఠశాలలో పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుడు బోళ్ళగోవింద్ రెడ్డి సుమారు 5000 రూపాయల చెత్త బుట్టలు 5 డ్రమ్ములు 3 పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు జె .సాయిలు, జి.సునీల రాణి, ఆర్. శోభన, ఎం.డి .ఖాజా జామోహినువుద్దీన్, ఎస్ భాగ్యలక్ష్మి, నాగేందర్, ఎం ధనలక్ష్మి, బి.హుస్సేన్, ఎం కృష్ణ ప్రసాద్,ఎస్. వెంకటేశ్వర్లు, సిఆర్పి ఆర్.రామకృష్ణ పాల్గొన్నారు.



# నో హెల్మెట్ నో పెట్రోల్ కఠినంగా అమలు చేస్తాం

**డి.ఎస్.పి శ్రీనివాసరావు**

**దేవరకొండ, జనవరి 06(జనం సాక్షి)**
మానవ నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు సామాజిక బాధ్యతగా నిబంధనలు పాటించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు సమక్షంలో లైన్స్ క్లబ్ సహస్ర మహిళలతో కలిసి మంగళవారం నో హెల్మెట్ నో పెట్రోల్ అవగాహనపై బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించని ద్విచక్రవాహనదారులకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం పోయరాదని పోలీసు అధికారులు స్పష్టంగా హెచ్చరించారు. బాధ్యతాయుతమైన రైడింగ్‌ను ప్రోత్సహించడం, నగర రహదారులపై మరణాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకట్ రెడ్డి, పోలీస్ శాఖ అధికారులు సిబ్బంది, లైన్స్ క్లబ్ సహస్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# టీయుజేఏసీ మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం

**ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పాడుగు శ్రీధర్**

**సూర్యాపేట(జనంసాక్షి):**
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 10న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం, తెలుపుతున్నట్లు ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పి నేటికి ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి, సీఈవో తాడోజు శ్రీకాంత్ రాజు, ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ఉద్యమ సాధనలో ఆరాధ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గన్ పార్క్ వరకు 2000 మంది విద్యార్థులతో పాదయాత్ర నిర్వహించి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను చాటి చెప్పారని అన్నారు.తెలంగాణ విద్యార్థి గణపరిషత్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పని చేశారని చెప్పారు.ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కాసోజు శ్రీకాంత్ చారి, కొండేటి వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణయ్య వంటి ఎందరికో ఆర్థిక సహాయం చేసిందని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యం కలిగిన డాక్టర్ వాణి , సీఈఓ తాడోజు శ్రీకాంత్ రాజుల ఆదేశం మేరకు రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్ కె.సయ్యద్, ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు దారా శ్రీనివాస్, దువ్వ గిరి, ధరావత్ శంకర్, ఆరే శేఖర్ రెడ్డి, బద్రి గౌడ్, సిరివెళ్ల శ్రీనివాస్, బుర్రి శరత్, యూసుఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.





# మైనర్లు వాహనాలు నడపటం నేరం

**హుజూర్ నగర్, (జనం సాక్షి):**
మైనార్టీ తీరని బాల బాలికలు బైకులు, కార్లు తదితర వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ మోటార్ వాహనాల చట్టంలో పొందుపరిచిన అంశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల పట్ల కనీస, ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవటం, అతి వేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం కూడా చట్ట ప్రకారం నేరమన్నారు. ఆ నేరాలకు పాల్పడిన వారికి జరిమానా లతో పాటు జైలు శిక్షలు కూడా విధించడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాల వల్ల కుటుంబాలు అగాధంలోకి నెట్టబడుతున్నాయనీ అటువంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ సమాజాన్ని జాగృతం చేయాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, ఉదారి యాదగిరి, అడవి రాముడు, శంకర్ నాయక్, కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, హెడ్ కానిస్టేబుల్ రాములు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి కోసం చట్టబద్ధమైన సబ్ ప్లాన్ అమలు చేయాలి

## టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్





సూర్యాపేట (ప్రతినిధి (జనంసాక్షి): ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయడంతో పాటు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం అత్యంత కీలకమని తెలిపారు.బీసీ వర్గాలకు న్యాయం జరగాలంటే, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధంగా అమలు చేయడమే ఏకైక మార్గమని అన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, బీసీ సబ్ ప్లాన్ అమలు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, ఉపాధ్యక్షురాలు కవిత, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షులు బొల్లె సైదులు, కరుణాకర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



## జీవాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పెంపకదారులకు ఆర్థిక లాభం

## అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్

చౌటుప్పల్ జనవరి 6 (జనంసాక్షి)
జీవాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పెంపకదారులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, వెటర్నరీ డాక్టర్ శ్రీధర్ రెడ్డిలు తెలిపారు.గ్రామ పంచాయతీలో గొర్రెలు, మేకల పెంపకదారులకు నట్టల నివారణ మందులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవాలకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నట్టల నివారణ మందులు వేయడం ద్వారా గొర్రెలు,మేకల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాసు మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సుర్వి సత్తయ్య గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుగౌడ్,బత్తుల అనూష మహేష్ గౌడ్,పాలెం వెంకటేశం గౌడ్, ముద్దం లింగస్వామి గౌడ్, దొడ్డ అండాలు శెట్టయ్య గౌడ్, దండగల వెంకటేశం, బొమ్మని శ్రావణి స్వామి గౌడ్, రాపోలు రేణుక మల్లేష్,బాలరాజు యాదవ్, సభ్యులు మల్లేశం, బజార్, జంగయ్య,వెంకటేశం, అంజయ్య, పిచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హాకీలో ఉత్తమ ప్రతిభ చూపిన సందీప్



రామన్నపేట, జనవరి 6 (జనంసాక్షి):
రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న సందీప్ హాకీ పోటీలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి బహుమతి పొందాడు. రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లో నిర్వహించిన 69వ అండర్ -19 బాలుర రాష్ట్రస్థాయి 2025-26 హాకీ టోర్నమెంట్లో పాల్గొన్నారు. సందీప్ ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున పాల్గొని మూడవ బహుమతి సాధించాడు. ప్రస్తుతం సందీప్ రామన్నపేట కళాశాలలో సిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ బహుమతి సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ జగదీష్ సందీప్ ని అభినందించారు. భవిష్యత్తులో ఇంకా మంచి పతకాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకటరెడ్డి దేవరకొండ





దేవరకొండ, జనవరి 06 (జనంసాక్షి) రోడ్డు భద్రత ప్రజలందరి సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని దేవరకొండ డిఎస్పి శ్రీనివాస రావు, సీఐ వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ పై వ్యాసరచన పోటీ నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు బహూకరించారు. అనంతరం విద్యార్థులకు పోలీసు శాఖ వారు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

# తానేదార్పల్లి పాఠశాలకు రూ. 1.35 లక్షల విరాళం..

## దాతలను సన్మానించిన ఎంఈఓ నోముల యాదగిరి



గుర్రంపోడు: జనవరి 06 (జనంసాక్షి) ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని గుర్రంపోడు మండల విద్యాధికారి (ఎంఈఓ) నోముల యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తానేదార్పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామానికి చెందిన దాతలు మురారిశెట్టి అంజయ్య-జ్యోతి మరియు సముద్రాల రమేష్‌లు సుమారు ?1,35,000 విలువ గల 31 డెస్క్ బెంచీలను, 10 కుర్చీలను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామన్నారు. సర్పంచ్ కంచర్ల యాదమ్మ మధుసూదన్ మాట్లాడుతూ. విద్యాభివృద్ధిలో దాతల పాత్ర కీలకమని, వసతులు బాగుంటే విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం దాతలను గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం సంధ్యారాణి, ఉప సర్పంచ్ పాల్వాయి ఏడుకొండల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ఉషారాణి, ఉపాధ్యాయులు నాగయ్య, తులసి భవాని, సునిత, లింగమ్మ, సంపత్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు మాలె రవీందర్ రెడ్డి, కుంచకూరి శ్రీనయ్య, గాదేపాక వెంకటయ్య మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 14 న గోదా శ్రీనివాస కళ్యాణం



సూర్యాపేట (జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాల పరిసమాప్తిగా ఈ నెల 14న జరగనున్న గోదా శ్రీనివాస కళ్యాణం కరపత్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ఉభయ రాష్ట్రాల్లోనే అంగరంగ వైభవంగా 1200 మంది జంటలు ఒకే రూప సాంప్రదాయ దుస్తులను ధరించి పాల్గొంటున్న ఈ కళ్యాణానికి తగిన ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, బజ్జూరి కృష్ణయ్య, రవీందర్, మాధవరావు, ఆండాళ్ గోష్ఠి మహిళా భక్త బృందం వికాస తరంగిణి కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన డిఎం ను సన్మానించిన

## మజ్దూర్ యూనియన్ నాయకులు

దేవరకొండ ఆర్టీసీ డిపోలో నూతనంగా డిఎం గా బాధ్యతలు స్వీకరించిన విజయ కుమారిని మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు డి యం తో మాట్లాడుతూ డిపోలో కార్మికులు అందరూ ఐకమత్యంతో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేవరకొండ డిపోను రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఆర్ ఎస్ రావు, దీప్లాల్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ డిపో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనం సాక్షి . దేవరకొండ

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఈ నెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ లో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేటలో ఇంటింటికి తిరిగి మహాసభల విజయవంతంకై విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారి హైదరాబాదులో ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ బహిరంగ సభల విజయవంతానికి మహిళలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల పాటు జరిగే మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. జాతీయ సంఘమైన ఐద్వా మహిళల హక్కులు, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్, గృహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు వంటి అనేక సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. కనీస వేతన చట్టం, పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై అనేక హక్కులు సాధించిందన్నారు. ఈ నెల 25 నుండి 28 వరకు ఐద్వా జాతీయ మహాసభలు



హైద్రాబాద్ లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో జరుగుతాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన 1000 మంది మహిళా ఉద్యమ ప్రతినిధులు హాజరు కానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, జిల్లా నాయకురాలు పిండిగ నాగమణి, కవిత, శైలజ పాల్గొన్నారు.



### ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా

## యూరియా పారదర్శక పంపిణీ

**హాలియా, జనవరి 6 జనంసాక్షి:**
ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా మంగళ వారం కొత్తపల్లి పీఏసీఎస్‌తో పాటు మండలంలోని పలు ప్రైవేట్ ఎరువుల డీలర్ల వద్ద మొత్తం 50 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఒక రోజు ముందు నుంచే రైతులు యాప్‌లో ముందుగా నమోదు చేసుకుని, తాము ఎంపిక చేసుకున్న డీలర్ల వద్దకు వచ్చి యూరియాను తీసుకెళ్లారు. యాప్ ఆధారిత పంపిణీ విధానం వల్ల ఎలాంటి తారతమ్యాలకు అవకాశం లేకుండా, కృత్రిమ కొరతను నివారిస్తూ, మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులకు న్యాయంగా యూరియా అందజేయడం జరిగింది. అదేవిధంగా యాప్ వినియోగంపై అవగాహన లేని రైతుల కోసం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ విధానం, పంపిణీ ప్రక్రియపై రైతులకు స్పష్టత కల్పించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఎం.సరిత, మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారి నాగయ్య, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఆర్థిక ఇబ్బందులతో టిఫిన్ సెంటర్ వ్యాపారి ఆత్మహత్య

**మునుగోడు జనవరి06(జనంసాక్షి):**



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక టిఫిన్ సెంటర్ నడుపుతున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మునుగోడు మండల కేంద్రంలో చోటు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే యాదాద్రి-భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం పోర్లగడ్డతండాకి చెందిన వడ్యా. భాస్కర్ తండ్రి లచ్య వయసు 34 సంవత్సరాలు,లంబాడి కులానికి చెందిన వ్యక్తి గత నాలుగు సంవత్సరాల నుండి మునుగోడు మండల కేంద్రంలోని చండూర్ రోడ్డులో టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ అతని భార్య పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. అయితే హోటల్ వ్యాపారం సరిగ్గా లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడి అప్పులు అయినాయని,ఈ విషయంలో మనస్థాపనికి గురై అప్పులు ఎట్లా తీర్చాలి అనే బాధతో జనవరి 5వ తారీఖు సోమవారం రోజు రాత్రి కుటుంబ సభ్యులు అందరు పడుకున్న తర్వాత అతను కిరాయికి ఉంటున్న నివాసంలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోగా,మంగళవారం రోజు తెల్లవారు జామున 04 గంటలకు మృతిని భార్య,తండ్రి నిద్రలేచి చూసేసరికి అప్పటికే మృతి చెందాడని,ఇట్టి విషయంలో మృతిని తండ్రి లచ్య మునుగోడు పిఎస్ నందు ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ మునుగోడు ఎస్సై ఇరుగు రవి తెలిపారు.



## ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్ హౌస్ లో జరిగిన మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ నాయకులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి ఫథకాలపై ఇంటింటికి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. మహిళా కాంగ్రెస్ లో పని చేసే వారికి పార్టీలో ప్రాధాన్యత కల్పించాలని ఆమె డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో కూడా మహిళా కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ జనరల్ సెక్రటరీ నాగమణి రెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు వేములకొండ పద్మ, దివ్య, అనితారెడ్డి, జయమ్మ, సావిత్రమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రవణ్ కుమార్ కు సన్మానం

రామన్నపేట, జనవరి 6 (జనంసాక్షి):
రామన్నపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు(ఏజీపి)గా రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన సుక్క శ్రవణ్ కుమార్ అడ్వకేట్ నియామకం అయ్యారు. సీనియర్ సివిల్ జడ్జి సబితా, జూనియర్ సివిల్ జడ్జి శిరీష, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ మజీద్, వైస్ ప్రెసిడెంట్ యాదాసు యాదయ్య , జనరల్ సెక్రెటరీ మొగులయ్య, సీనియర్ న్యాయవాదులు కాంపాటి యాదగిరి, యాపాలా కృష్ణారెడ్డి , ఉయ్యాల హనుమంతు గౌడ్, కేమ రామదాసు, జినుకల ప్రభాకర్, అశోక్ కుమార్, బర్ల డేవిడ్, గాలి లింగయ్య, జగతయ్య, నోముల స్వామి, మామిడి వెంకట్ రెడ్డి, కునూరు శ్రీనివాస్ గౌడ్, రోసితామస్, గడ్డం నరసింహ, నూతి రమేష్, సతీష్ రెడ్డి, మణికంఠ, అజీజ్, గాలి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





## చింతల బుచ్చయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 6 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు చింతల రామకృష్ణ తండ్రి చింతల బుచ్చయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని ఎర్ర వెంకటేష్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర చందు గౌడ్, నోముల సైదులు రెడ్డి, శనిగారం జగదీశ్వర్, 3వ వార్డు సభ్యులు ఎర్ర విక్రమ్ గౌడ్, బండి గోవర్ధన్ గౌడ్, గంగాపురం బన్నీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### గొర్రెలకు ఉచిత మందుల పంపిణీ చేపట్టిన గ్రామ సర్పంచ్

**హాలియా, జనవరి 6 జనం సాక్షి:**



నల్గొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల డాక్టర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎడవల్లి వంశీకృష్ణారెడ్డి హాజరై రైతులకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య యాదవ్, ఉప సర్పంచ్ సర్వర్, వార్డ్ మెంబర్లు అనుముల మహేష్, మర్రి మహేష్ యాదవ్ , నల్లబోతు అంజనేయులు యాదవ్ , రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో పలు కుటుంబాలను పరామర్శించిన నోముల భగత్ కుమార్

**హాలియా జనవరి 6 జనం సాక్షి:**
నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ హాలియా మున్సిపాలిటీ పరిధిలోని పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల మరణాలు, ప్రమాదాల నేపథ్యంలో బాధిత కుటుంబాలకు ఆయన ధైర్యం చెప్పి, సానుభూతి తెలిపారు. చిన్న అనుముల 11వ వార్డులో సంద్ర సత్యనారాయణ కుమారుడు గణేష్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అదే వార్డుకు చెందిన సంద్ర రామలింగం కుమారుడు సిద్దు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఇదే వార్డులో నివసిస్తున్న రావుల మల్లయ్య ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆయనను పరామర్శించారు.

హాలియా పట్టణం 3వ వార్డులో మాజీ ఎంపీటీసీ గందె పాపా పారావు తల్లి అనసూర్యమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందగా, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే 4వ వార్డులో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్ల మట్టారెడ్డి అత్త యశోదమ్మ మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటయ్యతో పాటు చాపల సైదులు, సురబి రాంబాబు, మాతంగి కాషయ్య, దుర్గారావు, బొమ్మిశెట్టి ఆంజనేయులు, రావుల లింగయ్య, బొడ్డుపల్లి మురళి, పగడోజు సైదా చారి, కిలారి కృష్ణ, రెడ్డి పల్లి జానకిరాములు, బుర్రి మొగిలయ్య, పెరుమాళ్ల రాంబాబు, పిల్లి వెంకట్ యాదవ్, జూపల్లి కృష్ణ, తక్కెలపల్లి శ్రీను, సిద్దు, మారుపాక మల్లికార్జున్, సీతారాల మహేష్, గోపిశెట్టి సైదులు, బిజిలీ సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# సమగ్రమైన ఓటర్ల జాబితా రూపొందిస్తాం : కమిషనర్

○ ఒకే కుటుంబానికి చెందిన ఇంట్లో ఓట్లు అన్ని ఒక అవార్డులోనే ఉండాలి : అఖిలపక్ష నాయకులు

**కల్లూరు జనవరి 05 (జనంసాక్షి):** కల్లూరు నూతనమున్సిపాలిటీ ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష నాయకుల అభిప్రాయాలను ప్రజల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని సమగ్రమైన ఓటర్ల తుది జాబితా రూపొందిస్తామని మున్సిపల్ కమిషనర్ మేడూరి రామచంద్రరావు తెలిపారు. సోమవారం కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులతో కలిసి ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో కల్లూరు మున్సిపాలిటీ 20 వార్డులకు సంబంధించి ముసాయిదా ఓటర్లజాబితా ఇటీవల ప్రకటించడం జరిగిందని తెలిపారు. జాబితా లో చేర్పులు మార్పులు , తుది జాబితా తయారీ,ఎన్నికలు నిర్వహణ పోలింగ్ కేంద్రాలు





ఏర్పాటు తదితర అంశాలపై అన్ని రాజకీయ పార్టీల సూచనలు సలహాలను పరిగణలోకి తీసుకుని తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఇదే తరుణంలో అఖిలపక్ష నాయకులు పలువురు మాట్లాడుతూ ఓటర్ల జాబితా కొన్ని వార్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని సరిచేయాలని సూచించారు. అదేవిధంగా ఒకే కుటుంబానికి చెందిన ఇంట్లోని ఓటర్లు వేరు వేరు వార్డుల్లో నమోదు కావడం గందరగోళంగా ఉందన్నారు దాన్ని సరిచేసి ఒకే కుటుంబంలోని ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండే విధంగా జాబితా రూపొందించాలని అధికారులదృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి. కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు.మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్, తెలుగుదేశం,టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కుచెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కరాటే పోటీలలో రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు విజయం

**పెనుబల్లి, జనవరి 6 (జనంసాక్షి)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ న్యూ మాక్స్ కుంగ్ ఫు వారు నిర్వహించిన కరాటే పోటీల్లో రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు, ఆదివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో నిర్వహించిన కరాటే పోటీల్లో పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న పెరుమాంళ్ల సాత్విక్ ఆర్డర్ 14 విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు,జూనియర్ విభాగంలో పెరుమాళ్ళ రిత్విక్ ప్రథమ స్థానం సాధించాడు. శిక్షణ ఇచ్చిన ఏపీ చీఫ్ ఎగ్జామినర్ సీనియర్ కోచ్ మరకాల రేవంత్, విద్యార్థులను, కరస్పాండెంట్ కురివేటి లలిత భవాని, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, పిఈటి సుధీర్ అభినందించారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యం

### విద్యుత్ శాఖ డి ఈ రాములు



**కల్లూరు జనవరి 06 (జనంసాక్షి)**

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని విద్యుత్కు సంబంధించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రజా బాట ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ డి ఈ రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రుపట్ల వాచ్చునాయిక్ తండా గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామలలో విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సమస్యలను తెలుసుకొని తగిన సూచనలు అందించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ, భద్రతా నియమాలు పాటించాల్సిన విధానం, విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ఆపరేషన్ ఏ డి ఇ ఎస్. రామారావు, కల్లూరు విద్యుత్ శాఖ ఏఇ కె. మహేందర్ బాబు, ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా టీఎన్జీవోస్

టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు





**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉండేది టీఎన్జీవోస్ అని టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-ఎం రెగ్యులర్ ఉత్తర్వులను మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కల జిల్లా కలెక్టర్ సహకారంతో నెరవేరింది అన్నారు. జూనియర్ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ ఉత్తర్వులు వచ్చేల సంఘం కృషి చేయడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శులకు భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా టీఎన్జీవోస్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. క్రమబద్ధీకరణ ఉత్తర్వులు అందుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు, డిపిఓ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి నూతన ఉత్సాహంతో పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సెంట్రల్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు ఫజల్, ట్రెజరర్ వినోద్, మరియు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ బాధ్యులు వల్లపు వెంకన్న, ప్రభాకరాచారి, అస్లాం, రుక్మారావు, శంకర్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**ఖమ్మం, (జనంసాక్షి):**
పాండురంగపురం చైతన్య హైస్కూల్ డైరెక్టర్ అక్బర్ జ్ఞాపకార్థం వారి స్కూల్ పూర్వ విద్యార్థుల అందరూ కలిసి విరాళాలు సేకరించి 1,015,00 వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థిని కంప్యూటర్లు వితరణ

**బూర్గంపహాడ్ జనవరి 06 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో టీడీఆర్ఎస్ జేసి గురుకులంలో చదివిన పూర్వ విద్యార్థిని చదివిన పాఠశాలను మర్చిపోకుండా రెండు కంప్యూటర్లు వితరణగా అందజేశారు. 2023-2026 విద్యా సంవత్సరానికి చెందిన పొన్నం అనూష ఉన్నత విద్యలు అభ్యసించి కెనడా దేశంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గ స్థిరపడ్డారు. తను చదువుకున్న విద్యాలయాన్ని మరచిపోకుండా కృతజ్ఞత చూపిస్తూ టి జి ఆర్ ఎస్ జె సి పాఠశాలకు రెండు తంప్యుటర్లు బిహూకరించారు. ఇందుకు ప్రోత్సహించిన తల్లిదండులు పొన్నం ప్రసాదు విజయ లకు అధ్యాపకురాలు స్టెల్లారాణి, ప్రిన్సిపాల్ హరిత లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ హరిత మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన తో మెలిగి చదువులలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

